TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 239 | శనివారం 22-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

## 22 మంది భారతీయులు ఉన్న
## రెండు నౌకలు హైజాక్

- 22 మంది భారతీయులు హైజాక్ ఘటనల్లో చిక్కుకున్నారు.
- 2 వాణిజ్య నౌకలు సముద్ర దొంగల వశం.
- సోమాలియా తీరంలో 'లుటుఫ్' హైజాక్.
- ఇందులో 6 మంది భారతీయులు.
- యెమెన్ తీరంలో 'ఎం.టి. సిబు 1' హైజాక్.
- ఇందులో 16 మంది భారతీయులు.
- నావికుల విడుదలకు చర్యలు కొనసాగుతున్నాయి.



యెమెన్, సోమాలియా తీరాల్లో వేర్వేరు ఘటనల్లో.. 22 మంది భారతీయుల తో ప్రయాణిస్తోన్న రెండు వాణిజ్య నౌకలను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు . ఈ విషయాన్ని సోమాలియా షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పేజి 2లో ▶

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య
## 'అతి సాన్నిహిత్యం'..



### విద్యార్థుల ఫిర్యాదు

- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.

### పర్యటనపై కేంద్రం బ్రేక్
## రేవంత్‌రెడ్డి
## అమెరికా పర్యటన రద్దు

- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. కేంద్ర విదేశాంగశాఖ అనుమతి నిరాకరించడంతో పర్యటన రద్దు చేసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటనలో ఉన్నారు.

ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 23న లండన్ నుంచి అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అయితే, యూకే పర్యటనకు మాత్రమే విదేశాంగశాఖ అనుమతించింది. అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు.

**దిగ్భ్రాంతికి గురిచేసింది: సీఎం రేవంత్‌రెడ్డి**

యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతించకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. తన పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించారని పేర్కొన్నారు. రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. " కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే నా లక్ష్యం. తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు తీసుకురావడమే నా లక్ష్యం. ప్రపంచస్థాయి సంస్థలను తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశం. నా విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడుతుందని భావించా. దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతాను" అని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరో వైపు.. అమెరికా పర్యటన కొనసాగించాలని అధికారుల బృందానికి సీఎం ఆదేశించారు. అన్ని ఎంవోయూలు యథాతథంగా చేసుకోవాలని, వర్సిటీలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పేజి 2లో ▶



## రాయదుర్గంలో రికార్డు ధర..
## ఎకరా రూ.264 కోట్లు

హైదరాబాబాద్: నగరంలోని రాయదుర్గం లో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ.10కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. ఖరీదైన భూమి కావడంతో స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని దక్కించుకుంది.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ



2 లో

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్



2 లో

## మంత్రి కొండా సురేఖను
## బహిష్కరించాలి:

**18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల డిమాండ్**

- కొండా సురేఖపై 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఆగ్రహం
- పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
- సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు
- కొండా సురేఖ భాషతో పార్టీకి నష్టం అని ఆరోపణ
- కేటీఆర్--సమంత అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యేలు



2లో

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు తీవ్రంగా ఖండించారు. మంత్రి కొండా సురేఖను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా

## షావుకారు జానకి మృతికి సంతాపం

### ప్రముఖ నటి ఆకస్మిక మరణం

- ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి
- నందమూరి కుటుంబంతో ప్రత్యేక అనుబంధం
- 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం



**అమరావతి, ఆగష్టు 21 :** ప్రముఖ అలనాటి నటి షావుకారు జానకి (94) ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు పొందిన ఆమె, భౌతికంగా దూరమైనా పాత్రల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేజి 2లో ▶

### షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

విభిన్న పాత్రలతో మెప్పించిన నటి

పేజి 2లో

## మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

- విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్
- పొరుగు తీరప్రాంతాలకు సమాచారం
- ఆచూకీ లభించేవరకు విరామం లేదు
- కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి



2లో..



## అమరావతి అభివృద్ధికి రైతుల
## త్యాగాలే ఆధారం

- తుళ్లూరు శివాలయ పునఃప్రారంభం
- రైతులతో ప్రత్యేక అనుబంధం
- రిటర్నబుల్ ప్లాట్లలో పనులు
- త్వరలో ఎలివేటెడ్ కారిడార్

**అమరావతి, ఆగష్టు 21 :** రాజధాని నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ సమయంలో తాను రైతుల కుటుంబంలో ఒకడిగా ఉండి పనిచేశానని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తుళ్లూరులో పురాతన శివాలయ పునఃశంకుస్థాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రైతుల త్యాగాలు, పోరాటాల వల్లే అమరావతి తిరిగి రాజధానిగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

**మౌలిక వసతుల కల్పన**

అమరావతిలో రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లలో రోడ్లు, మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తున్నామని

పేజి 2లో ▶

## ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం

- రూ.52.50 కోట్లతో నూతన వసతులు
- రెండో ఘాట్ రోడ్డుకు సన్నాహాలు
- ఏడు అంతస్తుల మల్టీలెవెల్ భవనం
- దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

2లో..



ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక
22-08-2026

# సంపాదకీయం

## ఆహా.. నేను ఒక్కరోజు ప్రధానినైతే!

భారతదేశం 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి ప్రవేశించిన శుభ తరుణమిది. ఈ గొప్ప దేశానికి నేను ఒకే ఒక్క రోజు ప్రధానమంత్రిగా ఉన్నా ఎర్రకోట ప్రాకారం నుంచి నేను వెలువరించే స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఎలా ఉండాలో ఊహించేందుకు సాహసించాను. ఆ ఆలోచనా ఫలితమే ఇది:

ఈ రోజు నేను కేవలం ఒక ప్రధానమంత్రిగా కాకుండా మీ ప్రధాన సేవకుడిగా ఇక్కడ నిలబడ్డాను. ప్రధాన సేవకుడు అనే మాటను మీరు వినే ఉంటారని నాకు తెలుసు. అయితే నేను చెప్పినవి చేస్తాను, వాగ్దానాలు నెరవేరుస్తాను. పదవీ బాధ్యతలు చేపట్టిన నెలరోజులలోనే నేను, నా మంత్రులు అందరూ తమ సువిశాల అధికారిక లుట్యెన్స్ బంగ్లాల నుంచి చిన్న గృహాలకు మారాలని నిర్ణయించాను. అనవసర విదేశీ యాత్రలను విరమిస్తాను. అవార్డు ప్రదానాల కార్యక్రమాలకు వెళ్లకూడదని నిశ్చయించుకున్నాను. ప్రభుత్వ హోర్డింగులు, బిల్లు బోర్డులు, వాణిజ్య ప్రకటనల్లో నా బొమ్మ ఉండకూడదని నా పార్టీకి సూచించాను, ముఖ్యమంత్రులందరికీ ఆదేశాలు జారీ చేశాను. వ్యక్తిపూజకు రోజులు చెల్లిపోయాయి. ప్రజాస్వామ్యమనేది ఏకవ్యక్తి ప్రదర్శన ఎంత మాత్రం కాదు.. ప్రధానమంత్రి పదవి తాత్కాలికమే. గణతంత్ర రాజ్యమే శాశ్వతం. ఈ శుభవేళ మరో వాగ్దానం చేస్తున్నాను. భారత ప్రభుత్వం ఏ ఒక్క నిర్దిష్ట మతంతోనూ తనను తాను గుర్తించుకోదు. నేను మతాన్ని పాటిస్తాను. అయితే ఆ మతాచరణలు నా ఇంటికీ, మనస్సాక్షికి మాత్రమే పరిమితం. ప్రధానమంత్రిగా నాకు ఒకే ఒక్క పవిత్ర గ్రంథం ఉన్నది: భారత రాజ్యాంగం. అవినీతిని తుదముట్టించేందుకు నిశ్చయించుకున్నాను.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ జెన్‌జీకి ఒక విషయాన్ని సూటిగా చెప్పదలుచుకున్నాను. మిమ్ములను తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమాపణలు చెబుతున్నాను. ప్రశ్నపత్రాల లీక్‌లు, ఉద్యోగాల అలభ్యతపై మీ ఆగ్రహం, అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉన్నాయో మేము తక్కువగా అంచనా వేశాము. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, సోషల్ మీడియా పోస్టులు, హ్యాష్‌ట్యాగ్‌ల ద్వారా మీకు సన్నిహితమవచ్చని భావించాము. అది తప్పు అని అర్థమయింది. యువజనులు నిరసనగా వీధుల్లోకి వచ్చినప్పుడు ఒక ప్రజాస్వామిక వ్యవస్థ మొదటి ప్రతిస్పందన వారు మౌనం వహించేలా చేయడం కాదు, లేదా వారిని 'దిమాగి నక్సల్స్'గా, దేశద్రోహులుగా చూడడం అంతకంటేకాదు, యువత సమస్యలను సానుభూతితో వినడమూ, పట్టించుకోవడమే.

స్వాతంత్ర్య శతాబ్ది(2047) నాటికి అందరికీ ఉద్యోగాలు లభించేలా చేయడమే నా లక్ష్యం. కృత్రిమ మేధ లక్షలాది ఉద్యోగాలను హరించివేస్తోంది. పని ప్రదేశం తీరుతెన్నులను ఆటోమేషన్ మార్చివేస్తోంది. అయితే ప్రతి సాంకేతిక విప్లవమూ కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఆ నూతన అవకాశాలను అందిపుచ్చుకునేలా యువజనులను మనం సంసిద్ధపరచవలసిన అవసరమున్నది. 1991లో ఆర్థిక వ్యవస్థను సరళీకరించి అపూర్వ అభివృద్ధిని సాధించాము. 2026లో మన ఆలోచనలను సరళీకరించుకోవల్సిన సమయం ఆసన్నమయింది. నాకు సన్నిహితులుగా పరిగణన అవుతున్న ఏ వ్యాపారవేత్తకూ అనుకూలంగా నిర్ణయాలు తీసుకోనని మీకు హామీ ఇస్తున్నాను.

భారతీయ మహిళలకు నా సందేశం ఏమిటంటే బేటీ బచావో, బేటీ పఢావో (ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి) అనేది ఒక శక్తిమంతమైన నినాదం. అయితే ప్రభుత్వాల పాలనాదక్షతను నినాదాల ప్రాతిపదికన నిర్ణయించకూడదు. చేపట్టిన కార్యక్రమాలు సాధించిన ఫలితాల ఆధారంగానే ప్రభుత్వాల పనితీరుపై తీర్పు ఇవ్వాలి. ఇక నుంచి ప్రతి ఎన్నికలలోను 50శాతం టిక్కెట్లను మహిళలకే ఇవ్వాలని నా పార్టీ స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నది. సాధికారత గురించిన ప్రసంగాలు మహిళలకు అవసరం లేదు. వారికి భద్రత, అవకాశాలు, సమాన అధికారాలు అవసరం. వీటిని తక్షణమే కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

ఇక ఇప్పుడు పార్లమెంటు గురించి మాట్లాడతాను. ప్రతి బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు అడిగే ప్రశ్నకు సమాధానాలు ఇస్తుంటాను. ప్రజాస్వామ్యం అంటే మీ ప్రత్యర్థి నోరు మూయించే కళ కాదు, వారికి సమాధానమిచ్చే కౌశలం. సరే, నా మీడియా స్నేహితులకు ఒక సంతోషకరమైన విషయం చెప్పదలిచాను. ప్రతి మూడునెలల కొకసారి విలేఖర్ల సమావేశంలో పాల్గొంటాను. ఏ విషయం మీదనైనా మీరు నన్ను ప్రశ్నించవచ్చు. అధికారానికి భయపడవద్దని మీడియాకు నేను స్పష్టంగా చెబుతున్నాను. ప్రభుత్వాన్ని ఆనందపరచడం మీ విధ్యుక్త ధర్మం కాదు. ప్రశ్నించడమే మీ విధి. అవును, నాతో సహా ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరినీ మీరు ప్రశ్నించాలి.

ఇప్పుడు మన నేర న్యాయ విచారణ వ్యవస్థ గురించి రెండు మాటలు చెప్పదలిచాను. సమాజంలోని అవినీతిపరులకు అనుకూలంగా వ్యవహరించే పోలీసు వ్యవస్థతో మనం ఆధునిక సమాజాన్ని నిర్మించుకోలేము. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పోలీస్ సంస్కరణలను శీఘ్రగతిన అమలుపరుస్తున్నాను. తద్వారా అవినీతి రాజకీయ నాయకులు-- పోలీసుల మధ్య చట్ట విరుద్ధ, హానికర బంధాన్ని రూపుమాపుతాను. మన గౌరవనీయ న్యాయమూర్తులకు ఒక విషయాన్ని స్పష్టం చేయదలిచాను. ఈ రోజు ఒక ఇబ్బందికరమైన తీర్పు ఇచ్చినందుకు రేపు మరే ప్రభుత్వ పదవిలోనూ నియమించరనే భయం వద్దు. కలత పడవద్దు. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులను మరింత ఉన్నత పదవులలో నియమించే సంస్కృతికి స్వస్తి చెబుతున్నాను. నిర్భీతితో స్వతంత్రంగా వ్యవహరించే న్యాయవ్యవస్థ మనకు అవసరం. న్యాయాధికారులు నా ఉద్యోగులు కారు. వారు రాజ్యాంగ సంరక్షకులు. ఎన్నికల సంఘంలో కూడా సంస్కరణలు అమలుపరచాలని నిర్ణయించాను. ప్రభుత్వం, ప్రతిపక్షం, న్యాయవ్యవస్థ, స్వతంత్ర సభ్యులను భాగస్వాములను చేస్తూ ఒక నిజమైన విస్తృత ఎంపిక విధానాన్ని సృష్టిస్తాను. ఎంపిక ప్రక్రియకు సంబంధించిన ప్రతి చిన్న వివరాన్ని బహిరంగంగా వెల్లడించి, తీసుకున్న నిర్ణయాలకు ఎలా వచ్చిందీ బహిరంగంగా వెల్లడించడం కూడా ఆ ఎంపిక ప్రక్రియలో అంతర్భాగంగా ఉంటుంది. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికలు.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

### సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ (ఖశీఅఝ ూబతీవన్ఖ్షు) అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. "నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను"అని కొండా సురేఖ అన్నారు.

ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు.

మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

మొదటిపేజీ తరువాయి

గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం భారత తీర రక్షక దళం చేపట్టిన గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్‌గార్డ్ అసిస్టెంట్ కమాండింగ్ అధికారి రంజిత్ కుమార్‌తో అధికారులు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక హెలికాప్టర్‌తో సముద్రంలో ముమ్మరంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు.

**సరిహద్దుల్లో అప్రమత్తం**

మత్స్యకారుల బోటు వివరాలను మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్, బంగ్లాదేశ్ సరిహద్దు తీరప్రాంత కోస్ట్‌గార్డ్ అధికారులకు పంపినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లోనూ గాలింపు కోసం అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బోటు ఆచూకీ లభించనప్పటికీ సెర్చ్ ఆపరేషన్‌లో విరామం ఉండదన్నారు. ఈ నెల 24 తర్వాత బాధ్యతలు చేపట్టే అధికారి కూడా గాలింపు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భరోసా**

మత్స్యకారులను క్షేమంగా తీసుకొచ్చేందుకు కోస్ట్‌గార్డ్, నేవీతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, బోటు ఆచూకీ లభించేవరకు అన్ని మార్గాల్లో గాలింపు కొనసాగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## అమరావతి అభివృద్ధికి రైతుల త్యాగాలే ఆధారం

మొదటిపేజీ తరువాయి



ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.

త్వరలో మూడో విడత పనులు

సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవేతో కలిపే మూడో విడత పనులు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## షావుకారు జానకి మృతికి సంతాపం

మొదటిపేజీ తరువాయి

తీరని లోటు షావుకారు జానకి మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. తమ నందమూరి కుటుంబంతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ తొలి చిత్రం 'షావుకారు'తోనే ఆమె వెండితెరకు పరిచయమై 'షావుకారు జానకి'గా ప్రసిద్ధి చెందారని తెలిపారు.

మరపురాని పాత్రలు

దేశంలోనే 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం కలిగిన ఏకైక నటిగా ఆమె ఎన్నో మరపురాని పాత్రలతో మెప్పించారని కొనియాడారు. 'పిచ్చిపుల్లయ్య', 'రామ్ – రహీమ్', 'వేములవాడ భీమకవి' వంటి పలు చిత్రాల్లో ఆమెతో కలిసి నటించిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

## షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 21 :**

ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూయడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న ఆమె తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సుమారు 400 చిత్రాల్లో నటించారని పేర్కొన్నారు. కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారని తెలిపారు. షావుకారు జానకి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం



మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, ఆగష్టు 21 :**

ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం రూ.52.50 కోట్లతో నిర్మించిన అన్నప్రసాద సదనం, మహాప్రసాద భవనాలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఆలయ సమగ్ర అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**మౌలిక వసతుల విస్తరణ**

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కుమ్మరిపాలెం నుంచి 700 మీటర్ల మేర రెండో ఘాట్ రోడ్డు నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. టీటీడీ స్థలంలో 15 వేల మందికి ఉపయోగపడేలా ఏడు అంతస్తుల మల్టీలెవెల్ పార్కింగ్ భవనం, నూతన కేశఖండనశాల, 25 అడుగుల శంకరాచార్యుల విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.

**ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు**

రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, పాలు, ప్రసాదాల పంపిణీ, పారిశుద్ధ్యం, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

## 22 మంది భారతీయులు ఉన్న రెండు నౌకలు హైజాక్

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 17న సోమాలియా తీరంలో కామెరూన్ పతాకంతో వెళ్తోన్న 'లుటుఫ్' అనే కార్గో నౌక హైజాక్ అయ్యింది. తుర్కియే ఆయుధాలను తరలిస్తోన్న ఆ నౌకలో 10 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఆరుగురు భారతీయులు కాగా.. మిగిలిన వారు తుర్కియే, జార్జియా, సెర్బియాకు చెందినవారు. మొగదిషులోని సైనిక శిక్షణా కేంద్రానికి ఆయుధాలు, కమ్యూనికేషన్, శాటిలైట్ పరికరాలను తరలిస్తుండగా.. సోమాలియా తీరంలో రెండు చిన్న పడవల నుంచి 8మంది సాయుధులు నౌకలోకి ప్రవేశించి హైజాక్ చేశారు.

ఆగస్టు 20న మరో ఘటనలో.. యెమెన్ తీరానికి సమీపంలో ఎరిట్రియా జెండాతో వెళ్తోన్న 'ఎంటి సిబు 1' అనే చమురు ఉత్పత్తుల ట్యాంకర్‌ను సముద్ర దొంగలు హైజాక్ చేశారు. ఇందులో ఉన్న 20మంది సిబ్బందిలో 16మంది భారతీయులు కాగా.. మిగిలిన వారు సిరియా, సూడాన్, ఇరాక్‌లకు చెందిన వారు. ప్రస్తుతం వారంతా పైరెట్స్ చెరలోనే ఉన్నారు. ఈ రెండు ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోందని.. సముద్రపు దొంగల నుంచి నావికులను సురక్షితంగా విడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ ఇంకా స్పందించలేదు.

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య 'అతి సాన్నిహిత్యం'..

మొదటిపేజీ తరువాయి

సన్నిహితంగా గడిపేందుకు ఓ ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ సమయానికి ముందే తరగతులు ముగిస్తున్నారు. దీనిపై విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ (మీఝనష్త్రఝూతీఝవంష్త్ర)లోని ఛింద్వాడాలో చోటుచేసుకుంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బీచ్ బహీర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు.. అదే స్కూల్‌లోని మహిళా టీచర్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. ఏకాంతంగా గడిపేందుకు.. సమయం కంటే ముందుగానే తరగతులు ముగించి, విద్యార్థులను ఇళ్లకు పంపించేస్తున్నారు.

వారి తీరుతో విసిగిపోయిన విద్యార్థులు జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి.. ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గిరిజన వ్యవహారాల శాఖ సహాయ కమిషనర్ సత్యేంద్ర సింగ్‌ను కలెక్టర్ ఆదేశించారు. విచారణలో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధం ఉందని తేలడంతో వారిని వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు. సదరు ఉపాధ్యాయుల స్థానంలో కొత్త అతిథి ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతివ్వని కేంద్రం

మొదటిపేజీ తరువాయి

**లండన్ పర్యటనలో సీఎం..**

రెండ్రోజుల క్రితం దిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి .. అక్కడి నుంచి నేరుగా లండన్ చేరుకున్నారు. ఇవాళ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను ఆయన సందర్శిస్తారు. సాయంత్రం ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ ప్రజంటేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను, సాయంత్రం లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శిస్తారు. ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు బయలుదేరతారు.

## మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి:

మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించే విధంగానే ఉందని, కేటీఆర్, సమంత అంశంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీకి తలనొప్పిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు కానీ, అనామకులైన కొండా సుష్మిత కాంగ్రెస్ ఎమ్మెల్యేను పట్టుకొని అడ్డగోలుగా మాట్లాడుతుందని, ఇంతకంటే బజారు కల్చర్ ఎక్కడా ఉండదని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న వాళ్లకి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖకు నోటీసులు ఇస్తే, నా బిడ్డ మాటలకు నాకు సంబంధం లేదని బుకాయిస్తుందని ఆరోపించారు. సంబంధం లేకపోతే ముఖ్యమంత్రిపై కూతురు చేసిన వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మీరు మాట్లాడుతున్న తప్పుడు భాషకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మూల్యం చెల్లిస్తున్నారని, మీరు మాత్రం మీ పదవిని ఎంజాయ్ చేస్తూ పార్టీని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎవరు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్టానాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నాడు. మునుగోడు ఉప ఎన్నికల్లో నీ గతి ఏమైందో తెలుసు కదా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఏ పార్టీలో అయినా సక్రమంగా గొడవలు లేకుండా ఉన్నావా కొండా సురేఖ? ఒక్క ఎమ్మెల్యేతో అయినా మంచి సంబంధాలు ఉన్నాయా ? నీ బిడ్డ మాట్లాడుతుంటే వెనుక బ్యానర్లో నీ ఫోటో ఉంటది, నీకు నీ బిడ్డ వ్యాఖ్యలకు సంబంధం లేదు అనడం ఏంటి? అంటూ విమర్శలు చేశారు. ఇంకెన్ని రోజులు నీ బ్లాక్‌మెయిల్‌తో పాలిటిక్స్ నడిపిస్తావని దుయ్యబట్టారు.

పార్టీలోనే కొన్ని గుంట నక్కలు కొండా సురేఖ వెనకాల ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రక్తం తాగింది చాలు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కొండా సురేఖకు సూచించారు. పార్టీ బహిష్కరించక ముందే వెళ్లిపోతే మంచిదని హితవు పలికారు. మీడియా సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, బీర్ల ఐలయ్య , మధుసూదన్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి , దొంతి మాధవరెడ్డి, మందుల సామెల్ , వెడ్మ బొజ్జు , వేముల వీరేశం, బుయ్యని మనోహర్ రెడ్డి , కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , బత్తుల లక్ష్మా రెడ్డి , బాలు నాయక్ , వీర్లపల్లి శంకర్ , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , చిక్కుడు వంశీకృష్ణ ,బల్మూరి వెంకట్, బస్వరాజు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్

హైదరాబాద్: నగరంలోని మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మంత్రి వివేక్ ముఖాముఖి నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖ పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో అంశంపై మంత్రి వారికి స్పష్టత ఇచ్చారు. ఫీజులు, పరీక్షలు, ఈసెట్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వివరించారు. ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్‌లలో అభివృద్ధి, ఆధునిక సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

# కళాకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి

ముస్తాబాద్/ ఆగస్టు 21 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాకారులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండించిన తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తీగల రాజేశం గౌడ్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ కాంగ్రెస్ ప్రభుత్వము రేవంత్ రెడ్డి సర్ గారు ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కళాకారుల జీవితాలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందనంగా మారాయన్నారు ఈ ప్రభుత్వాన్ని మేము విన్నవించుకున్నది ఏమనగా పేద కళాకారులకు వృద్ధ కళాకారులకు పెన్షన్స్ సౌకర్యం ఉచిత బస్ పాసులు ఉచిత వైద్యం హెల్త్ కార్డ్ మరియు పూర్తిగా ప్రభుత్వమే ఇళ్ల నిర్మాణం చేసి కళాకారులకు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కళాకారుల పక్షాన డిమాండ్ చేస్తున్నారు .లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారుల అందరం ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడానికి సిద్ధమవుతా ఉన్నాం గత కేసిఆర్ పాలనలో సుమారుగా కొంతమంది వేద కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడం జరిగింది కళాకారుల సంక్షేమ కోసం కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ పూర్తిస్థాయిలో పేద కళాకారులు అందరికీ న్యాయం జరగలేదన్నారు ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా పేద కళాకారులకు న్యాయం జరుగుతున్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి అధికారం అప్పగిస్తే పేద కళాకారుల నడ్డి విరిచే విధంగా రేవంత్ తీరు ఉందన్నారు ఇప్పటికైనా పేద కళాకారులను ఆదుకోవాలని కోరుకుంటున్నాం ఇట్టి కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా



అధ్యక్షులు రాజేశం గౌడ్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుధాగోని రాజమల్లు గౌడ్ బోయినిపల్లి మండల మండల అధ్యక్షులు బండి రవీందర్ పంతులు ముస్తాబాద్ అధ్యక్షులు బొప్పనారాయణ ఉపాధ్యక్షులు రేపాక బాలరాజు గీసా శంకర్ కాసారం నారాయణ ప్రధాన కార్యదర్శి గున్నాల గణేష్ గౌడ్ సంయుక్త కార్యదర్శి ఎండి సయుద్దిన్ ప్రచార కార్యదర్శి జంగిటి ఎల్లయ్య కోశాధికారి కనిమేని పెంటా రెడ్డి కళాకారులు విష్ణు భూమలింగం మల్లయ్య నరసయ్య అజయ్ వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# పాక్సో కేసులో నిందుతుడికి 04 సంవత్సరాల జైలు శిక్ష,2000/- రు.జరిమానా.

**- శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పీపీ లను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.**

గంభీరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 21

గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల ఆసభ్యకరంగ ప్రవర్తించిన (పోక్సో) కేసులో నిందుతుడీకి 04 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పాఠశాల ప్రాంగణంలో గోడా ధూకి బాలికలతో అగదండి రాజేందర్ అనే వ్యక్తి ఆసభ్యకరంగ ప్రవర్తించగా , పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మెరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అప్పటి గంభీరావుపేట ఎస్.ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించడాం జరిగింది.అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 10మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ గారు వాదించగా,శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన అగదండి రాజేందర్ కు ా4 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/- జరిమాన విధించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ,న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా



చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి ఎస్ఐ మహేష్, ప్రస్తుత డివిస్పీ నాగేంద్రచారి పబ్లిక్ ప్రాసిక్యూటర్, !జాన్సీ, ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ సి.ఐ ఓ.వెంకటేష్ గంభీరావుపేట ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, షెఎం కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# ముస్తాబాద్ మండల రైతులకు ముఖ్యమైన సమాచారం

**- కొత్త యాప్ ద్వారా ఎరువులు బుకింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి**

ముస్తాబాద్/ ఆగస్టు 21 ప్రజా దివాస్

ముస్తాబాద్ లోని రైతులందరూ గమనించి ఈరోజు నుండి కొత్తగా వచ్చిన యాప్ ద్వారా తమకు కావలసిన ఎరువులను బుక్స్ చేసుకుని కావలసిన ఎరువులను రైతులు తీసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు 21/8/26 నుండి కొత్త ఎరువుల యాప్ పనిచేస్తోంది. యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువుల వంటి ఏ ఎరువు కావాలన్నా రైతులు కొత్త యాప్‌లోనే బుక్ చేసుకోవాలి. కొత్త యాప్ పేరు ఎరువుల అమ్మకం కోసం ఫ్రేమ్‌వర్క్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్




రైతులు ఆధార్ లేదా రైతు రిజిస్ట్రేషన్ ఐడి నంబర్‌ను ఉపయోగించి ఎరువులను బుక్ చేసుకోవచ్చు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని, రైతు లందరికీ తెలియజేయునది ఏమనగా కేంద్ర ప్రభుత్వం ఎరువుల విక్రయాల కోసం రూపొందించిన సెంట్రల్ ఫెర్టిలైజర్ సేల్స్ యాప్ 21-08-2026 నుండి నేటి నుండి అమలులోకి రానుంది.ఇకపైయూరియా మరియు అన్ని రకాల ఎరువుల బుకింగ్ తప్పనిసరిగా సెంట్రల్ యాప్ ద్వారానే చేయాలి సెంట్రల్ యాప్‌లో లాగిన్ కావడానికి ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసిన అదే మొబైల్ నంబర్‌ను ఉపయోగించాలి కావున, రైతు రిజిస్ట్రేషన్ పూర్తికాని రైతులు ఏఈఓలను లేదా మీ-సేవ కేంద్రాన్ని సంప్రదించి రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. యూరియా మరియు ఇతర అన్ని ఎరువుల బుకింగ్ సెంట్రల్ యాప్‌లో మాత్రమే,చేయబడుతుందని రైతులందరూ తప్పక గమనించగలరు.కింద ఉన్నా యాప్ లింక్ ని డౌన్‌లోడ్ చేసుకోగలరు లేధా మొబైల్ లో ప్లేస్టోర్ వెళ్లి “ఎఫ్ ఎఫ్ ఎస్” అని టైప్ చేసి డౌన్‌లోడ్ చేసుకోగలరు

# జిల్లాస్థాయి కాంపిటేషన్లో ముస్తాబాద్ విద్యార్థులు ఎంపిక

ముస్తాబాద్ / ఆగస్టు 21 ప్రజా దివాస్

జిల్లా పరిషత్ హై స్కూల్ అవునూర్ పాఠశాల వేదిక గా వారధి ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి వ్యాసరచన మరియు డిబేట్, పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ కి చెందిన ా. రచన(10వ), =. స్వాతి (9వ),ా. వంశిక (8వ తరగతి) లు మండల స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి మరియు ఇంగ్లిష్ ఉపాధ్యాయులు బాల లింగం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలపడం జరిగింది.గెలుపొందిన విద్యార్థులు ఈనెల 24వ తేదీన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్ల లో జరిగే జిల్లా స్థాయి కాంపిటీషన్ లో పాల్గొననున్నారు. అధ్యాపకు బృందం తెలిపింది




## ఇంటి అనుమతి కోసం లంచం..
## ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

### రూ. 13 వేలు ఫోన్ పే చేయించుకుంటూ దొరికిపోయిన అధికారిణి..

**- మంచిర్యాల జిల్లాలో ఏసీబీ ట్రాప్...?**
**లింగాయిపల్లి పంచాయతీ కార్యదర్శి అరెస్ట్**

మంచిర్యాల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 21



ఇంటి నిర్మాణం, ఇంటి నంబర్ కేటాయింపు కోసం లంచం డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శి ఎసిబి అధికారులకు చిక్కారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లింగాయిపల్లి పంచాయతీ కార్యదర్శి జె. వరలక్ష్మి, కొత్తగా నిర్మించిన ఇంటికి అనుమతి, నంబర్ కేటాయించడం కోసం బాధితుడి నుంచి రూ.20,000 డిమాండ్ చేశారు. చివరకు రూ.13,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. నగదు రూపంలో కాకుండా మరొక పంచాయతీ కార్యదర్శి లావణ్య ఫోన్ పే నంబర్‌కు ఆ మొత్తాన్ని బదిలీ చేయాలని సూచించారు. బాధితుడు ఆ డబ్బును ఫోన్ పే ద్వారా పంపించగా, లంచం డిమాండ్ చేసిన ఆధారాలతో సహా ఆదిలాబాద్ ఏసీబీ యూనిట్ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# జీవో 97 రద్దుకై బీఆర్ఎస్వీ నిరసన.. వేములవాడ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ధర్నా

**- పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఆందోళన..**
**బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21



జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీఆర్ఎస్వీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రాంగణంలోకి వెళ్లేందుకు యత్నించిన విద్యార్థి నాయకులను ప్రిన్సిపాల్, పోలీసులు నిరోధించడంతో వారు కళాశాల ఎదుట రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వేములవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపిన తమను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీఆర్ఎస్వీ ప్రతినిధులు తెలిపారు. కాగా, పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్వీ నాయకులను వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి, వారి విడుదల గురించి పోలీసులతో మాట్లాడారు.

# 108 అంబులెన్స్‌లోనే మహిళకు సురక్షిత ప్రసవం.. పండంటి మగబిడ్డకు జన్మ!..

గంభీరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 21



రాజన్న సిరిసిల్ల జిల్లాలో 108 సిబ్బంది మరోసారి తమ మానవత్వాన్ని, అత్యవసర సేవలందించడంలో ఉన్న సమర్థతను చాటుకున్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాతులోత్ అఖిలకు అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది అంబులెన్స్‌లో ఆమెను ఆస్పత్రికి తరలించేందుకు బయలుదేరారు. అయితే మార్గమధ్యలో అఖిలకు నొప్పులు తీవ్రం కావడంతో, అంబులెన్స్‌లోనే ప్రసవం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్లిష్టమైన సమయంలో అత్యవసర వైద్య సిబ్బంది డి. ప్రశాంత్ అప్రమత్తంగా వ్యవహరించి సమయస్ఫూర్తితో ప్రసవం విజయవంతంగా చేయించారు. పైలట్ నాగరాజు ఎంతో సహకారమందించి అంబులెన్స్‌ను సురక్షితంగా నడిపారు. ఈ ప్రసవంలో అఖిల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డ ఇద్దరినీ మెరుగైన వైద్యం కోసం దుబ్బాక ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయం నుండి కాపాడి, సురక్షిత ప్రసవం చేసిన 108 సిబ్బంది ప్రశాంత్, నాగరాజులను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందిస్తున్నారు.

# రేపాకలో 200 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- ఎమ్మార్వో రాచకట్ల సురేష్, సర్పంచ్ కాత మల్లేశం చేతుల మీదుగా పంపిణీ**

ఇల్లంతకుంట మండలం / రేపాక ఆగస్టు 21



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రేపాక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 200 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మార్వో రాచకట్ల సురేష్ మరియు రేపాక సర్పంచ్ కాత మల్లేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకంగా, సులభంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, జీపీఓ స్వప్న, ఉపసర్పంచ్ కోదాని మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గూడ బాబు, 1వ వార్డు సభ్యులు రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, రేషన్ డీలర్లు రొండ్ల ముత్యం రెడ్డి, మీసాల చంద్రయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఉపశీర్షిక:**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రేపాక గ్రామం ముందంజ -- ప్రజలకు స్మార్ట్ కార్డుల అందజేత

# ఆర్డీవో ఏవో శ్రీనివాస్ రెడ్డి ఆస్తులు100 కోట్లు.. ఓసారి ఏసీబీకి చిక్కినా బుద్ధి మారలేదు

**- ఇబ్రహీంపట్నం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి అరెస్ట్**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం / ప్రజాదివాస్ ఆగస్టు 21

లంచం తీసుకుంటూ ఓసారి ఏసీబీకి చిక్కినా మార్పు రాలేదు. మళ్లీ ఉద్యోగంలో చేరి అందినకాడికి వసూలు చేశాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ఆఫీస్లో ఏఓగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తులకు సంబంధించి ఏసీబీకి పలు ఫిర్యాదులు అందాయి. దీంతో గురువారం అధికారులు దాడులు చేసి రూ.4 లక్షలు నగదుతో పాటు రూ.6.87 కోట్లు విలువ చేసే ఆస్తులను గుర్తించారు. వీటి విలువ బహిరంగ మార్కెట్లో రూ.100 కోట్లు వరకు ఉంటుందని అంచనా వేశారు. శ్రీనివాస్ రెడ్డిని అరెస్ట్చేసి నాంపల్లిలోని ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు. నెల రోజులుగా ఏసీబీ నిఘా, ఆకస్మిక దాడులు ఇబ్రహీంపట్నం డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దేసని శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి ఫిర్యాదులతో ఏసీబీ కేసు నమోదు చేసింది. గత నెల రోజులుగా సేకరించిన సమాచారంతో గురువారం తెల్లవారుజాము నుంచే ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వనస్థలిపురంలోని శ్రీనివాస్ రెడ్డి ఇంటితోపాటు ఐదు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో నుంచి రూ.4 లక్షలు నగదు,680 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.బ్యాంకులో నిల్వ ఉన్న రూ.8.60 లక్షలు ఫ్రీజ్ చేశారు. కర్మాన్ఘాట్లో రూ.2.63 కోట్ల విలువ చేసే రెండు రెసిడెన్షియల్ ఫ్లాట్లు, రూ.1.61 కోట్ల విలువ చేసే జీం3 ఇంటిని గుర్తించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లిలో 10 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు వివిధ ప్రాంతాల్లో 8 ఓపెన్ ప్లాట్ల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బాలాపూర్లోని నరేంద్ర బార్ అండ్ రెస్టారెంట్లో రూ.86 లక్షల పెట్టుబడి పెట్టినట్లు గుర్తించారు.నాలుగు కార్లు, మూడు బైకులను సీజ్ చేశారు. వాహనాల విలువ సుమారు రూ.59 లక్షలు కాగా, ఇంట్లో రూ.11 లక్షల విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు గుర్తించారు. 46 తులాల బంగారం తాకట్టు పెట్టి బ్యాంకు లోన్ తీసుకున్నట్లు గుర్తించారు.

**లంచం తీసుకుంటూ రెడ్హ్యాండెడ్గా చిక్కి..**

శ్రీనివాస్ రెడ్డి 2009లో మహేశ్వరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించాడు.




ఆ సమయంలో ఓ వ్యక్తి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. దీంతో 2009 డిసెంబర్ 14న శ్రీనివాస్ రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించింది. ఆ తర్వాత మళ్లీ ఉద్యోగంలో చేరిన శ్రీనివాస్ రెడ్డి.. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగంలో పనిచేశాడు. బాలాపూర్ తహశీల్దార్గా విధులు నిర్వహించాడు.ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పనిచేస్తున్నాడు. కాగా, మహేశ్వరంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేసిన నాటి నుంచి శ్రీనివాస్ రెడ్డిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు ఏసీబీ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ఆస్తుల వివరాలు సేకరించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు.

# నేటి నుంచి ఎఫ్ఎఫ్ఎస్ యాప్లోనే ఎరువుల బుకింగ్

**- రైతులకు వ్యవసాయ శాఖ సూచన**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ (ఖీఖీూ) ఫర్టిలైజర్ సేల్ యాప్ నేటి నుంచి అమల్లోకి వచ్చిందని వేములవాడ మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ తెలిపారు. రైతులు యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువులను ఇకపై ఈ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని సూచించారు.ఎరువుల కొనుగోలుకు రైతు నమోదు తప్పనిసరి అని, రైతు ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్ను మాత్రమే ఉపయోగించాలని ఆయన పేర్కొన్నారు. ప్లే స్టోర్లో 'ఖీఖీూ' అని టైప్ చేసి యాప్ను డౌన్లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఈ విధానం ద్వారా ఎరువుల సరఫరాలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందుగానే ఎరువుల బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది.

# చావులోనూ వీడని బంధం.. అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లిన కారు.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

దుబ్బాక మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 21

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలతో పాటు ఇద్దరు పిల్లలు మృతి చెందిన ఘటన దుబ్బాక పోలీస్స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం బల్వంతాపూర్కు చెందిన దండుగుల రాజు(32) ఇసుక వ్యాపారి. బుధవారం తన భార్య భాగ్య(26), కుమారుడు నిహాన్స్(4), కూతురు శాన్విక (2)తో కలిసి సిద్దిపేటలో బంధువు దశదిన కర్మకు కారులో వెళ్లాడు. సాయంత్రం 6 గంటల సమయంలో తన స్వగ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి తిరుగు ప్రయాణమయ్యాడు. రాత్రి 10 గంటలవుతున్నా రాజు ఇంటికి రాకపోవడంతో అతని సోదరులు యాదగిరి, భూపాల్ సెల్ఫోన్కు పలుమార్లు కాల్ చేసినా అందుబాటులో లేకుండాపోయింది. దీంతో వారు దుబ్బాక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు లోకేషన్ పరిశీలించి అప్పనపల్లి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు.అర్ధరాత్రి సమయంలో సిద్దిపేట-దుబ్బాక రోడ్డులో గల అప్పనపల్లి శివారులో గాలించగా, రోడ్డు పక్కన గల ఓ బావిలోకి కారు దూసుకెళ్లినట్లు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో బావిలో చూడగా అందులో కారు సగానికిపైగా మునిగిపోయింది. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. స్థానికుల సహాయంతో సుమా రు 3 గంటల పాటు సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ ద్వారా బావిలో నుంచి కారును పైకి తీశారు. కారులో చెల్లాచెదురుగా పడిఉన్న మృతదేహాలను బయటకు తీసి, పోస్టుమార్టం కోసం దుబ్బాక వంద పడకల దవాఖానకు తరలించారు. మృతుడి సోదరుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కీర్తిరాజు తెలిపారు. గురువారం ఉదయం దవాఖానలో మృతదేహాలను, అప్పనపల్లి వద్ద ప్రమాద సంఘటన స్థలాన్ని సీపీ రష్మీపెరుమాళ్ పరిశీలించారు. ప్రమాద ఘట న వివరాలను ఏసీపీ రవీందర్రెడ్డితో కలిసి స్థానిక సీఐ రాజేశ్, ఎస్సై కీర్తిరాజ్లను అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్తలతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి అతివేగం, అజాగ్రత్త కారణంగా ఓ నిండు కుటుంబం బలికావడం స్థానికంగా



కలిచివేసింది. అజాగ్రత్తతో కారు నడిపించడంతో తనతో పాటు భార్య , ముక్కు పచ్చలారని చిన్నారులు బలికావడం ఆందోళనకు గురిచేసింది. కారులో ఉన్న రాజుతో పాటు అతడి భార్య భాగ్య, కుమారుడు నిహాన్ష్, కూతురు శాన్విక మృతదేహాలను చూసి బంధువులు గుండెలవిసేలా రోదించారు. ఈ ఘటనతో బల్వంతాపూర్లో తీవ్ర విషాదం అలుముకున్నది. గురువారం సాయం త్రం గ్రామంలో ఆ నలుగురి అంత్యక్రియలు నిర్వహించారు. ఒకేచోట భార్యాభర్తలతో పాటు వారి పిల్లలకు అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చూపరులను కంట తడిపెట్టించింది.

# "ప్రజల భద్రతే లక్ష్యం.. విజిబుల్ పోలీసింగ్తో ప్రజలకు చేరువ కావాలి" - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**నూతన ఎస్ఐలు బాధ్యతల స్వీకరణ.. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేతో మర్యాదపూర్వక భేటీ తంగాళ్లపల్లి, ఇల్లంతకుంట, వేములవాడ రూరల్, కొనరవుపేట పోలీస్ స్టేషన్లలో కొత్త ఎస్ఐల బాధ్యతల స్వీకరణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 21



రాజన్న సిరిసిల్ల: జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తంగాళ్లపల్లి ఎస్ఐ అశోక్, ఇల్లంతకుంట ఎస్ఐ ఉపేంద్ర చారి, వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, కొనరవుపేట ఎస్ఐ రామ్మోహన్లు గురువారం ఆయా పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే నూతన ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.

# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం

**- మహిళా సోదరీమణుల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ట్రస్ట్ ముఖ్య అతిథిగా పాల్గొన్న 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21

పేదల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు పొందిన సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత -- అజయ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల మమత మాట్లాడుతూ, స్థాపించిన కొద్ది రోజుల వ్యవధిలోనే పేదలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ మంచి పేరు సంపాదించుకుందని అన్నారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చీరల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళా సోదరీమణుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు -- సరళ మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి మరియు సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలు, నిరుపేదలు మరియు అవసరమైన వారికి సేవ చేయడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు



ఎద్దండి సరళ, దూలం లలిత, పిల్లి రోహిణి, గొంటి సమత, అడిగొప్పుల విద్యశ్రీ, ట్రస్ట్ ముఖ్య కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, సభ్యులు వాసాల హరిప్రసాద్, గొంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
22-08-2026

# మాజీ చైర్‌పర్సన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఫైర్ రాజన్న ఆలయ పరిధిలో అక్రమ నిర్మాణాలు గత పాలకవర్గం పాపమే

- విజిలెన్స్ విచారణకు సిద్ధం.. ఆధారాలు బయటపెడతాం గట్టిగా మాట్లాడితే అబద్ధం నిజం కాదు: అన్నారం శ్రీనివాస్
- ఐదేళ్ల అభివృద్ధితో సమాధానం చెబుతాం: మహిళా కౌన్సిలర్లు

వేములవాడ /ఆగస్టు 21 ప్రజాదివాస్

వేములవాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి చేసిన ఆరోపణలను కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ మాట్లాడుతూ గత మున్సిపల్ పాలకవర్గం హయాంలో జరిగిన అక్రమ నిర్మాణాలు, అవకతవకలపై ఘాటు విమర్శలు చేశారు.రాజన్న ఆలయ గోపురం పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా గత పాలకవర్గం చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అప్పట్లో ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం వెనుక అక్రమ ఒప్పందాలే కారణమని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలకవర్గం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ నిర్మాణాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.తన వార్డులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, ఆరోపణలు చేస్తే ఆధారాలతో నిరూపించాలని కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ సవాల్ విసిరారు. గత పాలనలో జరిగిన ప్రతి అక్రమానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని త్వరలో ప్రజల ముందుంచుతామని హెచ్చరించారు.మాజీ చైర్‌పర్సన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని తామే కోరుతున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మహిళా



కౌన్సిలర్లు కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ మాట్లాడుతూ, రాబోయే ఐదేళ్లలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తమ పనితీరుతోనే సమాధానం చెబుతామని పేర్కొన్నారు. గత పాలనలో జరిగిన అక్రమాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకువస్తామని వెల్లడించారు.

# ముస్తాబాద్ లో బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు

- యూరియా కోసం రైతు గోస బీజేపీ భరోసా

ముస్తాబాద్/ ఆగస్టు 21 ప్రజా దివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు సౌల్ల కాంతి కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి తలపెట్టిన చలో అపెరల్ పార్కు యూరియా గోదాం అని కార్యక్రమాన్ని పోలీసులు ముందస్తుగా పసిగట్టి బిజెపి నాయకులను ముస్తాబాద్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో యూరియా కొరత లేదు కానీ మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ యూరియా కొరత స్పష్టంగా ఎందుకు కనబడుతుంది..గత కొన్ని రోజుల నుండి రైతులకు యూరియా బస్తాలు దొరకలేక ఇబ్బంది పడుతున్నారు ఆన్లైన్లో ఎనిమిది వందల బస్తాలు కనిపిస్తున్న మూడు సెకండ్ల వ్యవధిలో మళ్లీ జీరో రావడం వెనుక అంతర్యం ఏమిటి మరి ఈ యూరియా బస్తాలు ఏ దళారుల చేతిలోకి వెళుతున్నాయో సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని నిన్నటి రోజున రైతులతో కలిసి బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ చలో యూరియా గోదాం పిలుపునివ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఈరోజు ఉదయం 5:30 గంటలకు ముస్తాబాద్ పోలీసులు బిజెపి నాయకుల ఇంటి వద్దకు వచ్చి ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చికోటీ మహేష్, పోత్గల్ ఆవునూర్ ఉప సర్పంచ్ లు నక్కల రాజు, కోలా కృష్ణ, సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జి లు శ్రీనివాస్ రావు చిగురు వెంకన్న కట్కం మహేష్ నర్సింహులు పాల్గొన్నారు

# తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించేది లేదు

- విధుల్లో నిర్లక్ష్యంపై ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష సమీక్ష

జగిత్యాల ఆగస్టు 21: ప్రజా దివస్

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అవినీతి, విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇకపై రెవెన్యూ, తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు, నిర్వహిస్తానని, తనిఖీల్లో తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి సుమారు నాలుగు గంటల పాటు విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, భూ రీ సర్వే, 22-ఏ కేసులు, భూ భారతి దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈరోజు సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన ఆదేశాలను ఈరోజు నుంచే కార్యాలయాల్లో అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష కేవలం మొదటి సమావేశం మాత్రమేనని, ఇకపై ఆకస్మిక తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

**తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి గారు ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. "అధికారులు పద్ధతి మార్చుకోవాలి.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు" అని మంత్రి గారు హెచ్చరించారు. అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదిక తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలతో అధికారులు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. . ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలన్నారు.క్షేత్రస్థాయిలో చిన్న రెవెన్యూ సమస్యను కూడా అధికారులు గుర్తించి పరిష్కరించాలన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి మచ్చను చెరిపేలా అధికారులు పనిచేయాలని అన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలితే సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు



రూ.లక్ష డిమాండ్ చేసినట్లు మహిళ ఫిర్యాదు చేసిన ఘటనపై సంబంధిత తహసీల్దార్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలకు వస్తానని మంత్రి స్పష్టం చేశారు. రీ సర్వే, ఇందిరమ్మ ఇళ్లపై వేగం భూ రీ సర్వే పనులను పెండింగ్‌లో పెట్టే అధికారులపై చర్యలు తప్పవన్నారు. లైసెన్సు సర్వేయర్లకు ప్రతి 15 రోజులకు ఎకరాకు రూ.60 చొప్పున చెల్లించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలోని ఎల్-3 సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని, రెండో దశ ఇళ్ల మంజూరుకు ముందు లబ్ధిదారుల అర్హతను రెండుసార్లు పరిశీలించాలని ఆదేశించారు. 22-ఏ, అసైన్డ్ భూముల కేసులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే 24 గంటలూ పనిచేసి కేసులను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం ప్రారంభం మాత్రమేనని.. ఇకపై కార్యాలయాల పనితీరు, అధికారుల విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఇల్లంతకుంట ఎస్సైగా ఉపేంద్ర చారి బాధ్యతల స్వీకరణ..

- ఇల్లంతకుంట ఎస్సైగా ఉపేంద్ర చారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు..

ఇల్లంతకుంట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 21




ఇప్పటివరకు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయనను ఇల్లంతకుంటకు సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు...ఈ మేరకు శుక్రవారం ఇల్లంతకుంట ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతోపాటు ప్రజల సమస్యలపై సత్వర స్పందనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

# ఓక్లాండ్ వేదికపై మార్మోగిన ఒగ్గుకథ

- తెలంగాణ కళా వైభవానికి అంతర్జాతీయ గుర్తింపు కళాకారులకు ఘన సన్మానం

వేములవాడ, ఆగస్టు 21: ప్రజా దివస్

తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గుకథ మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ప్రత్యేకతను చాటుకుంది. అమెరికాలోని ఓక్లాండ్ నగరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో వేములవాడకు చెందిన ఒగ్గుకథ కళాకారులు మిద్దె వినీత్, మిద్దె పర్శరాములు అద్భుత ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.సిలికాన్ ఆంధ్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళల విశిష్టతను ప్రవాస భారతీయులకు పరిచయం చేస్తూ ఒగ్గుకథ ప్రదర్శించారు. వారి ప్రదర్శనకు విశేష స్పందన లభించడంతో పాటు తెలంగాణ జానపద కళా సంపదకు అంతర్జాతీయ గుర్తింపు మరింత బలపడింది.ప్రఖ్యాత ఒగ్గుకథ కళాకారుడు స్వర్గీయ మిద్దె రాములు అందించిన కళా



వారసత్వాన్ని ఆయన కుటుంబ సభ్యులు విదేశీ గడ్డపై కొనసాగించడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళా సంప్రదాయాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడం తెలంగాణ కళాకారుల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో మిద్దె వినీత్, మిద్దె పర్శరాములను ఘనంగా సన్మానించారు. ఒగ్గుకథ వంటి ప్రాచీన కళారూపాన్ని అమెరికా వేదికపై ప్రదర్శించి తెలంగాణ ఖ్యాతిని చాటిన కళాకారులను ఆయన అభినందించారు.సంతోష్ బాబు మాట్లాడుతూ, "వేములవాడ కళాకారులు అమెరికా వేదికపై ఒగ్గుకథను ప్రదర్శించడం కేవలం వారి కుటుంబానికే కాకుండా యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణం. తెలంగాణ జానపద కళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో మిద్దె కుటుంబం చేస్తున్న కృషి అభినందనీయం" అని అన్నారు.జానపద కళలను సంరక్షించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, కళాకారులకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఒగ్గుకథ వంటి ప్రాచీన కళారూపాలు భావితరాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, జక్కుల తిరుపతి,రూరల్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, వివేక్ రెడ్డి, రేగుల రాజ్‌కుమార్, నేరెళ్ల సాయి, మల్లారం తిరుపతి, నామాల శేఖర్, నందరగిరి రాహుల్, నేరెళ్ల కిరణ్, ఖమ్మం పృథ్వీరాజ్, అన్నారం శివ, కార్తీక్, హరీష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ...




వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21

వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వేములవాడ రూరల్ కి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేములవాడ రూరల్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ, రౌడీ ల పై నిఘా, ట్రబుల్ మంగర్స్ ల పై నిఘా, గంజాయి పై ప్రత్యేక టీమ్ తో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరుగుతుంది అని , ఫిర్యాదు లపై సత్వర చర్యలు తీసుకోవటం జరిగింది అని, అసంఘిక కార్యకలాపాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని, చట్ట పరిధి దాటకుండా ఉండాలి అని ప్రజలకు సూచించారు.

# ఒక్లాండ్-అట్లాంటా వేదికలపై మార్మోగిన ఒగ్గుకథ

- తెలంగాణ జానపద కళకు అంతర్జాతీయ గుర్తింపు
- మిద్దె వినీత్, పర్శ రాములను సన్మానించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21





అమెరికాలోని ఓక్లాండ్, అట్లాంటా నగరాల వేదికలపై ఒగ్గుకథ ప్రదర్శించి తెలంగాణ జానపద కళకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన ప్రముఖ కళాకారుడు స్వర్గీయ మిద్దె రాములు వారసులను బీజేపీ ఓబీసీ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఘనంగా సత్కరించారు.సిలికాన్ ఆంధ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మిద్దె రాములు మనుమడు మిద్దె వినీత్, కుమారుడు మిద్దె పర్శ రాములు ఒగ్గుకథను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న అమెరికా వేదికలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పడం గర్వకారణమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ, వేములవాడ నేలకి చెందిన కళాకారులు విశ్వవేదికపై తెలంగాణ జానపద కళా వైభవాన్ని ప్రదర్శించడం యావత్ తెలంగాణకు గర్వకారణమని అన్నారు. స్వర్గీయ మిద్దె రాములు వారసత్వాన్ని కొనసాగిస్తూ ఒగ్గుకథ కళను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేస్తున్న మిద్దె వినీత్, పర్శ రాములు వంటి కళాకారులను ప్రభుత్వం, సమాజం మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బుర్ర శేఖర్ గౌడ్, వివేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

ప్రజాదివాస్

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వివిధ వర్టికల్స్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు.పేకాట, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించడంతో పాటు, దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాలని సూచించారు. చోరీకి గురైన ఆస్తి రికవరీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్డేట్ చేయాలని, ఈ-సాక్ష్య, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలు




సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్-- 112కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పర్యావరణం పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ నాగరాజు, ఎస్సైలు యయాతి రాజు, రాజేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేం కాంప్రమైజ్ అయ్యాం, ఆ వీడియోలు షేర్ చేయొద్దు..

- వేములవాడలో దొరికిన ఈశ్వర్ సాయి భార్య రిక్వెస్ట్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 21




రీసెంట్గా లేడీ ఫోక్ డ్యాన్సర్తో రెడ్ హ్యాండెడ్గా వేములవాడ లోని ఓ హోటల్ గదిలో దొరికిపోయిన ఈశ్వర్ సాయి భార్య శరణ్య ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్లు చేసింది. తమది ఏడేళ్ల రిలేషన్షిప్ అని తన భర్తను వదులుకోనని చెప్పింది. భర్తతో విడిపోవాలని అనుకోవట్లేదని, తాము కాంప్రమైజ్ అయ్యామని తెలిపింది. తన భర్త గురించి, తన గురించి కొందరు కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. అమ్మాయి కూడా క్షమాపణలు చెప్పిందని తెలిపింది. ఇకపై ఆ వీడియోలను ఎవరూ షేర్ చేయవద్దని కోరింది. వీడియోలు షేర్ చేయడం వల్ల తమ కుటుంబం పరువు, ఆ అమ్మాయి పరువు కూడా పోయే ప్రమాదం ఉందని తెలిపింది. తప్పు చేసినప్పటికీ వాళ్లు క్షమాపణలు చెప్పారని ఇక ఆ టాపిక్ వదిలేయాలని రిక్వెస్ట్ చేసింది. అంతే కాకుండా తన భర్త కొద్దిరోజుల నుండి ఇంటికి రావడంలేదని, తన భర్త గురించి అడిగేందుకు ఆ అమ్మాయికి కూడా చాలా సార్లు కాల్ చేశానని చెప్పింది. ఓసారి అదే అమ్మాయి విషయంలో ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్లు తెలిపింది. తాను ఎంతో బాధపడుతున్నా.. తన భర్త ఆ అమ్మాయితోనే ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. మొదట వీడియో తీయాలని నిర్ణయించుకోలేదని, కానీ హోటల్ లో చెడుగా ఏదో జరుగుతుందనే తన సోదరి వీడియో తీసిందని స్పష్టం చేసింది. గదిలోకి వెళ్లిన తరవాతనే వీడియో తీశామని, తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, ఆధారాల కోసమే వీడియో తీశామని వెల్లడించింది.

# తంగళ్లపల్లి ఎస్సైగా సిరిసిల్ల అశోక్ బాధ్యతల స్వీకరణ

తంగళ్లపల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 21



తంగళ్లపల్లి మండల నూతన ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా తంగళ్లపల్లికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# సర్కారు దవాఖానకు కార్పొరేట్ వైద్యం

- ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి
- కొత్తగూడెంలో త్వరలో క్యాథ్ ల్యాబ్
- జీజీహెచ్కు రూ. 3 కోట్ల నిధుల మంజూరు

ప్రజాదివాస్

: నియోజకవర్గ ప్రజలకు అదేవిధంగా జిల్లా ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన విశేష కృషి ఎట్టకేలకు ఫలించింది. పేద, మధ్యతరగతి ప్రజలకు అధునాతన వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఆయన ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెచ్చి ప్రత్యేకంగా రూ. 3 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో అత్యాధునిక సౌకర్యాలు సమకూరనున్నాయి.ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడే రోగుల ప్రాణాలను కాపాడేందుకు కీలకమైన అధునాతన క్యాథ్ ల్యాబ్ సేవలను ఇక్కడ త్వరలోనే ప్రారంభించనున్నారు. దీంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)ను ఏర్పాటు చేస్తున్నారు.



వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం పేదలు ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేయకుండా ఆస్పత్రిలోనే అత్యాధునిక ఎంఆర్ఐ స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడే రోగుల కోసం అన్ని హంగులతో కూడిన 20 పడకల ఐసీయూ (ఐ సి యూ ) విభాగాన్ని కూడా నిర్మిస్తున్నారు. గతంలో గుండెపోటు లేదా ఇతర తీవ్రమైన అత్యవసర పరిస్థితులు ఏర్పడితే మెరుగైన వైద్యం కోసం రోగులు సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, ఖమ్మం వంటి నగరాలకు పరుగులు తీయాల్సి వచ్చేది. సకాలంలో వైద్యం అందక మార్గమధ్యలోనే ఎందరో నిస్సహాయ స్థితిలో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు జీజీహెచ్లోనే కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఈ అన్ని రకాల అత్యున్నత వైద్య వసతులు సమకూరనుండటంతో స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరగనుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుంటూ, సర్కారు దవాఖానను సూపర్ స్పెషాలిటీ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే కూనంనేని చొరవపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేద రోగులకు ప్రాణవాయువులాంటి ఈ సౌకర్యాలను సాధించి చూపిన కూనంనేని సాంబశివరావు నాయకత్వంపై ప్రజలు, ప్రజాసంఘాలు, కార్మికులు సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఆధునిక ఐసీయూ సేవల ద్వారా అత్యవసర విభాగంలో కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ పరిధిలోనే అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య వసతులు కల్పించే దిశగా ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# ఏండ్లనాటి విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం!

- విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు.. కల్వర్టు నిర్మాణానికి కసరత్తు
- దొంతి కుంట చెరువుకు డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు: వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు
- వార్డు సమస్యల పరిష్కారంలో ముందంజలో కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి

ప్రజాదివాస్

: అశ్వారావుపేట మున్సిపాలిటీ 14వ వార్డులో ఏళ్లుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ సమస్యపై వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, 14వ వార్డు కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి స్పందించారు. విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో మాట్లాడి



చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా వర్షాకాలంలో నీరు నిలిచిపోతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇరిగేషన్ శాఖ ఏఈ కిషోర్తో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడారు. త్వరలో కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. దొంతికుంట చెరువుకు అనుసంధానంగా ఉన్న లింక్ కాలువల ద్వారా డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి మాట్లాడుతూ వార్డు ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో యువ నాయకులు జూపల్లి ప్రమోద్, 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు, మోర్ల వెంకన్న బాబీ, శ్రీను, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

8

# కల్తీ బుచ్చి రాములు మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**



ప్రజాదివాస్

ములుగు జిల్లా మంగపేట మండలం నర్సాయిగూడెం గ్రామానికి చెందిన కల్తీ బుచ్చి రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శు క్రవారం ఉదయం మరణించడం జరిగింది. వారి మరణంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది ఈ సందర్భంగా వారి భౌతికకాయాన్ని సందర్శించడానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మన పూర్ణిమ విచ్చేసి బుచ్చి రాములు బ్రతికి ఉన్నంతకాలం ఆదివాసి బిడ్డగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి నేర్పించేవాడని నేటితరం ఆదివాసి సంస్కృతిని తెలుసుకుంటూ చైతన్య వంత దిశగా అడుగు వేయడంలో ఆయన ఎంత కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మరియు ధైర్యాన్ని కలగజేస్తూ వారికి ఘన నివాళులు అర్పించారు వారి అంతిమయాత్రలో చివరి వరకు నడిచారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆదివాసీ ప్రజలు యువకులు మహిళలు ఆదివాసి నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఉపాధ్యాయులు సున్నం బుచ్చయ్య మొదలగు వారు కూడా పాల్గొన్నారు

# జనవాసాల మధ్య ప్రమాదకరంగా మారిన గ్యాస్ గోదామును తక్షణమే ఊరి చివరకు తరలించాలి

**- సింగరేణి యాజమాన్యం తీరుపై మండిపడుతున్న రుద్రంపూర్ ప్రజలు**

**- ఆట స్థలం పోయె పిల్లలు వ్యసనాల పాలాయే**

**- క్లబ్ లో అట ఆడుకోడానికి క్లబ్ ను పునరుద్దించాలి**

**- క్లబ్ స్థానంలో గ్యాస్ గోదామా? రుద్రంపూర్‌లో నిత్యం ట్రాఫిక్ నరకం**

**- సింగరేణి నిద్రమత్తు వీడేదెన్నడు? చిన్నారుల ఆటలు బంద్.. మొబైల్స్‌కే పరిమితం**

**- రోడ్డుపై కూరుకుపోతున్న లోడ్ లారీలు..**






ప్రజాదివాస్

క్లబ్‌ను పునరుద్ధరించాలని గ్రామస్తుల సమర శంఖారావం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?గతంలో సింగరేణి కార్మికులు, వారి పిల్లల ఆటపాటలు, విశ్రాంతి కోసం నిర్మించిన క్లబ్‌ను తొలగించి, దాని స్థానంలో ఊరి మధ్యలోనే గ్యాస్ గోదాము గతం లో ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. జనవాసాల మధ్యలో ఉన్న ఈ గ్యాస్ గోదాము వల్ల నిత్యం ప్రమాదకర వాతావరణం నెలకొంది.రోడ్డు నరకం -- ఆర్థిక ఇబ్బందులు:నిత్యం భారీ ఓవర్‌లోడ్‌తో వచ్చే గ్యాస్ లారీలు ఊరి మధ్యలోని ఇరుకైన రోడ్లలో ప్రయాణిస్తుండటంతో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ఒక లారీ ఎదురొస్తే ఇతర వాహనాలు వెళ్లేందుకు దారి ఉండటం లేదు. ఇది వ్యాపారులు, వాహనదారుల రాకపోకలకు ఆటంకంగా మారి ఆర్థిక నష్టాలకు దారితీస్తోంది.? వర్షాకాలం తీవ్ర అవస్థలు . వర్షాలు పడుతున్న వేళ భారీ లోడుతో వచ్చే వాహనాలు మట్టిలో కూరుకుపోయి రోడ్డు ఆక్రమణకు గురవుతున్నాయి. గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి రోడ్డంతా స్తంభించిపోతోంది.? కార్మికుల పిల్లల భవిష్యత్తుపై దెబ్బ . గతంలో ఉన్న క్లబ్ ప్రాంగణ మైదానం పిల్లలకు ఆరోగ్యకరమైన క్రీడా వాతావరణాన్ని ఇచ్చేది. ఉదయాన్నే గ్రౌండ్‌కు వెళ్లి నలుగురితో కలిసి ఆడుకుంటే వచ్చే ఉత్సాహం ఇప్పుడు కరువైంది. ఆట స్థలాలు లేకపోవడంతో చెడు అలవాట్లకు బానిసలుగా మారుతున్నారు.చిన్న పిల్లలు ఇళ్లలోనే ఉండి మొబైల్ ఫోన్లు, టీవీలకే పరిమితమై శారీరక, మానసిక వికాసానికి దూరమవుతున్నారు.? గ్రామస్తుల తుది హెచ్చరిక:జనవాసాల మధ్య ప్రమాదకరంగా మారిన ఈ గ్యాస్ గోదామును తక్షణమే ఊరి చివరకు తరలించాలని, గతంలో మాదిరిగానే ఈ ప్రాంగణాన్ని క్లబ్‌గా, పిల్లల ఆట స్థలంగా మార్చాలని సింగరేణి యాజమాన్యాన్ని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సింగరేణి తీరుపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# నందిగామలో హర్షద్ భాయ్ బెల్లం టీ పాయింట్ ప్రారంభం



ప్రజాదివాస్

నందిగామ పట్టణంలోని రామన్నపేట రోడ్డులోని రెడ్డి షాపులో నూతనంగా ఏర్పాటు చేసిన హర్షద్ భాయ్ బెల్లం టీ పాయింట్ ను పట్టణ టీడీపీ అధ్యక్షులు ఏచూరి రాము ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి మేలు చేసే బెల్లం టీని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రంగిశెట్టి హుస్సేన్ రావు కామ బాబురావు దాసరి సత్యం వెంకన్న స్వామి తదితరులు పాల్గొన్నారు

# బంగారం వెండి దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాదివాస్



పెద్దాపూర్ గ్రామంలో దొంగతనం చేసి ఇంటికి నిప్పు పెట్టిన నిందితుడు అరెస్ట్ -- రూ.2,42,000/- విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం తేది 21.08.2026 న ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కంపేట గ్రామం సమ్మక్క ఆర్చ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి పోలీసులను చూసి భయపడి పారిపోయేందుకు ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతడిని వెంబడించి పట్టుకొని విచారించారు.విచారణలో అతను నాగనబోయిన శివరాజ్, తండ్రి: శ్రీను, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యాదవ్, వృత్తి: కూలీ, నివాసం: పెద్దాపూర్ గ్రామం, ఆత్మకూర్ మండలం, హనుమకొండ జిల్లాగా గుర్తించారు.నిందితుడు కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం తన మద్యం సేవనం, జల్సాలు మరియు ఇతర ఖర్చులకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడించాడు. గతంలో కూడా 2025 సంవత్సరంలో పెద్దాపూర్ గ్రామంలో చీకటి పద్మ ఇంటిలో దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపాడు.తేది 18.08.2026 రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో, పెద్దాపూర్ గ్రామంలో ఉన్న తన పెద్దనాన్న నాగనబోయిన రవి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించాడు. తాళం పగులగొడితే శబ్దం వస్తుందని భావించి, ఇంటి తలుపులను బలంగా పైకి లేపి ఒక వైపు తలుపును తొలగించి అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించాడు.అనంతరం హాల్ రూమ్‌లో ఉన్న బీరువాను తెరిచి, అందులో ఉన్న సుమారు 2.5 తులాల బంగారు హారం, 0.5 తులాల చెవి కమ్మలు, చెంప చేరాలు, ముక్కు పుడకలు కలిపి మొత్తం సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు, సుమారు 42 తులాల వెండి కాళ్ల పట్టీలు రెండు జతలు, రెండు వెండి బ్రేస్‌లెట్లు మరియు రూ.20,000/- నగదును దొంగిలించినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.నిందితునికి మరియు బాధిత కుటుంబానికి గతంలో కుటుంబ, ఆస్తి వివాదాలు ఉన్నాయని, ఆ వివాదాల నేపథ్యంలో తనపై దొంగతనం చేసిన అనుమానం రాకుండా మరియు అనుమానాన్ని మరొక వ్యక్తిపై మళ్లించాలనే ఉద్దేశంతో, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక అగ్గిపెట్టెతో పక్కన ఉన్న సంచికి నిప్పంటించి ఇంటికి నిప్పు పెట్టినట్లు వెల్లడించాడు. అనంతరం ఇంటి వెనుక వైపు సీసీ కెమెరాలు ఉండటంతో, కెమెరాలకు చిక్కకుండా ముందు వైపు నుంచి బయటకు వచ్చి తన ద్విచక్ర వాహనంపై పారిపోయాడు.దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తేది 21.08.2026 న వరంగల్ వైపు వెళ్తుండగా అక్కంపేట గ్రామంలోని సమ్మక్క ఆర్చ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు.నిందితుడి వద్ద నుండి సుమారు రూ.2,42,000/- విలువైన క్రింది దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు:1)సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు -- విలువ రూ.1,80,000/- 2)సుమారు 42 తులాల వెండి ఆభరణాలు -- విలువ రూ.42,000/-3)నగదు రూ.20,000/-4)ఒక ఊూూ కంపెనీకి చెందిన మొబైల్ ఫోన్, 5)హోండా షైన్ మోటార్ సైకిల్, నిందితుడు దొంగతనానికి పాల్పడి, అనంతరం నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో ఇంటికి నిప్పు పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. పోలీసులు పంచుల సమక్షంలో దొంగిలించిన సొత్తు, మొబైల్ ఫోన్ మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం పరకాల జడ్జ్ ముందు హాజరుపరచడం జరిగింది.

# వేములవాడలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 15

వేములవాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఆత్మ కమిటీ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశభక్తి గీతాలు ఆలపించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మ కమిటీ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వీబీపుల్డ్ 2047 ప్రెస్ మీట్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యాలయం

ప్రజాదివాస్




ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో విలేకరులను ఉద్దేశించి ఆగస్టు 22,23 తేదీల్లో విజయవాడ వేదికగా జరగనున్న వికసిత్ భారత్ యువ రాజకీయ నేతల డైలాగ్ (వీబీపుల్డ్ ) 2047 గురించిన వివరాలను పంచుకున్నారు వికసిత్ భారత్ 2047కి బలమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడంలో యువ రాజకీయ నాయకులను ప్రేరేపించడం మరియు నిమగ్నం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల నుండి 500 మందికి పైగా వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మరియు విజయవంతమైన యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని పార్టీ రాష్ట్ర జాతీయ నాయకులు శాసనసభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు ప్రధాన కార్యదర్శులు నాగోతు హరి అజేష్ యాదవ్ కార్యదర్శులు శ్రీ నవ్య వర్మ పాలసీ ఙ రీసెర్చ్ సోషల్ మీడియా లీగల్ సెల్ తేజస్విని వంశీ రవి నాయుడు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గొటిక శివకృష్ణరెడ్డి కృష్ణా జిల్లా ఇంచార్జి రవ్వా హరీష్ పాల్గొన్నారు

# ఆగస్టు 23న గౌడ హక్కుల సాధన కోసం చలో వరంగల్

**మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం**

ప్రజాదివాస్
గౌడ గీత కార్మికుల సమస్యలు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు గౌడ జన హక్కుల పోరాట సమితి--మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఆగస్టు 23వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్‌లో గల వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, గౌడ గీత కార్మికుల సంక్షేమం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. గీత కార్మికుల సమస్యలపై చర్చ గౌడ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సుల పునరుద్ధరణ, ౧జూ, ౧ఖీ లైసెన్సుల మంజూరు, ఉపాధి, భద్రత, సంక్షేమం, పెన్షన్లు, నీరా పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలను సమావేశంలో చర్చించనున్నట్లు కేసరి ఆంజనేయులు గౌడ్ తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో గౌడ సమాజానికి ఇచ్చిన హామీల అమలు, వాటి పురోగతి మరియు తదుపరి కార్యాచరణపై కూడా చర్చ జరగనుంది.సంస్థాగత నిర్మాణంపై నిర్ణయాలు మోకుదెబ్బ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడం, జిల్లాల వారీగా సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, రాష్ట్ర నాయకులకు జిల్లాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం, గ్రామ--మండల--జిల్లా స్థాయిలో సంస్థాగత కార్యక్రమాలను విస్తరించడం వంటి అంశాలపై సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం గౌడ గీత కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, నీరా పరిశ్రమ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు కేసరి




ఆంజనేయులు గౌడ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోకుదెబ్బ నాయకులు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మరియు ఇతర నాయకులు సమావేశానికి హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశ వివరాలు స్థలం: పోచమ్మ మైదాన్, వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్, వరంగల్ తేదీ: 23-08-2026, ఆదివారం సమయం: ఉదయం 11:00 గంటలకు కేసరి ఆంజనేయులు గౌడ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ జన హక్కుల పోరాట సమితి -- మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ
2

# సింగపూర్ విద్యా పర్యటనకు జానకాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్ ఎంపిక

ప్రజాదివాస్
తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో టీచర్స్ ఎక్స్పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా సింగపూర్ కు 29 మంది ఉపాధ్యాయుల్లో కొమరం భీం జిల్లా నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక అయినారు వడ్లూరి రాజేష్ మరియు అడ్లూరి........ ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనకాపూర్ ప్రధానోపాధ్యాయురాలు ఉమా బాల మేడం మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు వడ్లూరి రాజేష్ ఒక అంకిత భావం మరియు కమిట్మెంట్ ఉన్నటువంటి ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థులతో ఉంటూ వారిని జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక అంశాలలో పోటీలో నిలిపారు అందులో భాగంగా ఎస్సీఈఆర్టీ ఈ మాక్సిన్ లో సక్సెస్ స్టోరీ ప్రచురితం అయింది అలాగే ఎన్జీసి వారి ఈ మ్యాగజిన్లో కూడా సక్సెస్ స్టోరీ ప్రచురితం కావడం గమనరహం ఈ వడ్లూరి రాజేష్ తన పాఠశాలలో తన సొంత ఖర్చులతో 50,000 ఖర్చుపెట్టి జీవశాస్త్రం ల్యాబ్ను ఏర్పాటు చేశారు కొమరం భీం జిల్లాలో మొదటి జీవశాస్త్రం ల్యాబ్ ఇది. అలాగే తాను సెలవుల్లోనూ పనిచేయడం



కోసమెరుపు గత ఐదు సంవత్సరాల నుండి దసరా సెలవులను ఇతర సెలవులను విద్యార్థులతో కలిసి పని చేస్తూ వారిని పోటీలో నిలపడము గొప్ప విశేషం. తాను సైన్స్ బోధించడానికి లో కాస్ట్ లో కాస్ట్ లో దాదాపు 200 టి ఎల్ ఎం తయారుచేసి విద్యార్థులకు ప్రత్యక్ష గతిలో మరియు క్షేత్రస్థాయి విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థుల ఉపయోగాహర్తం అప్పర్ ప్రైమరీ లెవెల్ పుస్తకం జనరల్ సైన్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ మరియు మోరల్ వాల్యూస్ పై ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉపయోగపడే మరియు ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకం ఆలోచన నుండి ఆచరణ దాకా రాశి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ నికోలాస్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయించారు. అలాగే తాను ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్ కావడం వల్ల జిల్లా వ్యాప్తంగా ప్రేరణ తరగతులు ఇచ్చి గౌరవ మాజీ కలెక్టర్ వెంకటేష్ దోత్రే చేతుల మీదుగా సన్మాన పత్రం మరియు అభినందనలు పొంది ఉన్నారు. ఇలాంటి విలువలు కలిగిన కష్టపడే మనస్తత్వం కలిగిన ఉపాధ్యాయుడు జిల్లాలో మరెందరికో స్ఫూర్తిదాయకంగా ఉంటారని సింగపూర్ విద్యా పర్యటనకు ఎంపికైనందుకు ఆయనని అభినందిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

# గౌడుల సమస్యల సాధనకు ఈ నెల 23న చలో వరంగల్

**గీత కార్మికుల సమస్యలు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర కమిటీ సమావేశం**

ప్రజాదివాస్
గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, గీత కార్మికుల సంక్షేమం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు గౌడ జన హక్కుల పోరాట సమితి--మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఈ నెల 23న ఆదివారం నిర్వహించనున్నట్లు మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.నర్సంపేట పట్టణంలో శుక్రవారం జరిగిన మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్‌లో గల వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి రాష్ట్రంలోని జాతీయ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

**గీత కార్మికుల సమస్యలపై చర్చ**

గౌడ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న లైసెన్సుల సమస్యలు, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో లైసెన్సుల పునరుద్ధరణ, టీసీఎస్, టిఫ్ట్ లైసెన్సుల మంజూరు, ఉపాధి, భద్రత, సంక్షేమం, పెన్షన్లు, నీరా పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం గౌడ సమాజానికి ఇచ్చిన హామీల అమలు, వాటి పురోగతి, తదుపరి కార్యాచరణపై కూడా చర్చిస్తామన్నారు.మోకుదెబ్బ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంతో పాటు జిల్లాల వారీగా సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, నీరా పరిశ్రమ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై భవిష్యత్ కార్యాచరణ



రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకట్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మాతృమూర్తులతో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం..



ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థుల మాతృమూర్తులతో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీమతి శ్రీలత హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే అందిస్తే సరిపోదని, విలువలతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తిలో పరమాత్ముడు కొలువై ఉంటాడని, మంచి సంస్కారం, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతనతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం వరలక్ష్మీ వ్రతం యొక్క విశిష్టత, ప్రాముఖ్యతతో పాటు ఈ వ్రతాన్ని ఎందుకు నిర్వహిస్తారనే విషయాలను మాతృమూర్తులకు వివరించారు. వరలక్ష్మీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా కుటుంబంలో సుఖసంతోషాలు, సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించి అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గీరెడ్డి రాజిరెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్, ఎస్.ఎన్. చారి, నారా గౌడ్, నిత్యానందం, బాలరాజు గౌడ్, సురేందర్ రెడ్డి, గోపాలకృష్ణ, అనిల్ రెడ్డి, రాజేందర్ గౌడ్, పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్, ఆచార్యులు, విద్యార్థుల మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం..




ప్రజాదివాస్
కామారెడ్డి పట్టణంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఖలీద్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలో యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం, ఐవైసీ (ఐ.వై.సి.) యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు విస్తరించడం తదితర అంశాలపై నాయకులు విస్తృతంగా సమీక్షించారు. గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఐవైసీ యాప్ ద్వారా గ్రామ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కష్టపడి పనిచేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. యువతకు గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా సంస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథి ఖలీద్ అహ్మద్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతను పార్టీతో అనుసంధానం చేస్తూ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. ఐవైసీ యాప్‌లో గ్రామ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేసి, యువజన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్దార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సందీప్‌తో పాటు మండల, పట్టణ, గ్రామస్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.